


ఈకాలం వార్త
THE HONEST TELUGU DAILY




ఆదివారం 05-04-2026 | పేజీలు : 4 | వెల రు : 2/- | సంపుటి : 1 సంచిక :157 | ప్రచురణ: తెలంగాణ | ఎడిటర్ : దేవేందర్ నూకల

## యూఏఈపై 450 క్షిపణి, 2,000 డ్రోన్ దాడులు



**ఇరాన్తో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకున్న యూఏఈ.. ఇతర దేశాలతో దౌత్యపరమైన బంధాలు**

యూఏఈ, ఇరాన్ మధ్య ఉన్న అతిపెద్ద బంధం వాణిజ్యం. ఇరాన్కు యూఏఈ రెండో అతిపెద్ద వాణిజ్య భాగస్వామి. ఏటా వీరి మధ్య సుమారు 25 నుంచి 27 బిలియన్ డాలర్ల వ్యాపారం జరుగుతుంది.

## డీఎంకేదే అధికారం



తమిళనాడు ఎన్నిక ప్రచారం రసవత్తరంగా సాగుతోంది. కొన్ని దశాబ్ధాలుగా డీఎంకే వర్సెస్ అన్నాడీఎంకేగా ఉన్న పోరు ఇప్పుడు టీవీకే రూపంలో స్టార్ యాక్టర్ విజయ్ రావడంతో ముక్కోణపు పోటీగా మారింది. ఏప్రిల్ 23న ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన సర్వేలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

## నేను గాయపడ్డాను

- అందుకే ప్రమాదకరంగా మారాను
- దురంధర్ స్టైల్లో ఆప్కు రాఘవ్ చడ్డా కౌంటర్



తనపై తీవ్ర ఆరోపణలు చేసిన ఆప్ పార్టీ నేతలకు, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్కు, ఎంపీ రాఘవ్ చడ్డా తనదైన రీతిలో కౌంటర్ ఇచ్చారు. తాజాగా ఓ వీడియో విడుదల చేసిన ఆయన 'దురంధర్' చిత్రంలోని "నేను గాయపడ్డాను.

# మార్పు, సంక్షేమం, మెరుగైన పాలనను చూడండి

- ఎన్నికల హామీల అమలులో ఎన్డీఎఫ్ విఫలమైంది
- కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



కేరళ రాష్ట్రంలో గొప్ప మార్పు కోసం, మెరుగైన సంక్షేమం కోసం, సుపరిపాలన, సెక్యులర్ పాలన కోసం ఈనెల 9న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో యుడిఎఫ్ (యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్) బలపరిచిన అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అన్నారు. శనివారం ఆయన కేరళ రాష్ట్రంలోని పతనం తిట్ట అసెంబ్లీ నియోజకవర్గం తో పాటు పలు ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం, ర్యాలీలలో పాల్గొన్నారు. గత ఎన్నికల ముందు లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని డిప్యూటీ సీఎం ఆరోపించారు. కేరళలో పరిపాలన దారుణంగా పడిపోయింది

# సంప్రదాయాలకు అనుగుణంగా బాసర ఆలయ అభివృద్ధి పనులు

**జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధిపై సమీక్షలో సీఎం రేవంత్**



రాష్ట్రంలో ప్రముఖ ఆలయాల పరిసరాల్లో తిరుమల తరహాలో నిబంధనలు అమలు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాజకీయ పార్టీల సభలు, జెండాలు, ప్రదర్శనలు లేకుండా ఆధ్యాత్మికతకు పెద్దపీట వేయాలని సీఎం సూచించారు. బాసర జ్ఞాన సరస్వతి దేవాలయ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు.తొలుత బాసర ఆలయ అభివృద్ధికి సంబంధిచిన మాస్టర్ ప్లాన్ ను అధికారులు పవర్పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వివరించారు. ఆలయ అభివృద్ధి పనులకు రూ.225 కోట్ల వ్యయమవుతుందని అధికారులు తెలియజేశారు.

## కాంగ్రెస్తోనే మా పోరాటం

**పాఠశాల ఫీజుల దోపిడీని నియంత్రించాలి**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**వచ్చే ఎన్నికల్లో తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీనే అని, తమ పార్టీ పోరాటం కాంగ్రెస్తోనే అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్పష్టంచేశారు.**



హైదరాబాద్: ఎక్కడి నుంచి పోటీ చేయాలనే నిర్ణయం ఇంకా తీసుకోలేదని, సిద్దిపేట నుంచి కావొచ్చని.. మహిళలకు రిజర్వేషన్ అయితే గజ్వేల్ నుంచి కూడా పోటీ చేయొచ్చని తెలిపారు. సిద్దిపేట విషయంలో సీఎం రేవంత్రెడ్డికి, హరీశ్రావుకు మధ్య అంతర్గత ఒప్పందం ఉందని ఆరోపించారు. బంజారాహిల్స్లోని జాగృతి కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో, అనంతరం చిట్చాట్లో మాట్లాడారు. "రేవంత్రెడ్డి గతంలో మహారాష్ట్ర, బిహార్కు వెళ్లి ప్రచారం చేస్తే.. అక్కడ కాంగ్రెస్ ఓడిపోయింది. ఇప్పుడు కేరళలోనూ అలాంటి ఫలితమే వస్తుంది. కేరళ ప్రజలకు ముఖ్యమంత్రి ఆరు గ్యారంటీల అమలు గురించి చెప్పడం విడ్డూరంగా ఉంది. మహిళా రిజర్వేషన్లు మా పార్టీకి గొప్ప అవకాశం. ఆడబిడ్డకు ఓటు వేయాలనే భావోద్వేగం ఉంటుంది. ఆర్థిక క్రమశిక్షణ పాటించే రాష్ట్రాలకు నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఒకేసారి 30 నుంచి 40 శాతం వరకూ ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి" అని కవిత డిమాండ్ చేశారు.




## శ్రీరామచంద్రుడు భాజపా సొత్తా?

'కులం, మతం, దేవుడంటూ భాజపా కేంద్రంలో మూడోసారి అధికారంలో వచ్చింది. శ్రీరామచంద్రుడు ఏమైనా భాజపా సొత్తా? ఆయన ఆ పార్టీ సభ్యత్వం ఏమైనా తీసుకున్నారా' అని పీసీసీ అధ్యక్షుడు మహేశ్కుమార్గౌడ్ ప్రశ్నించారు.

## కాంగ్రెస్కు ప్రజాక్షేత్రంలో కౌంట్డౌన్ మొదలైంది

- క్యాతనపల్లి, ఇబ్రహీంపట్నం పీఠాలు బీఆర్ఎస్ కైవసం కావడం హర్షణీయమని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు.



అధికార కాంగ్రెస్ ఎన్ని అరాచకాలు చేసినా ఆ స్థానాలను బీఆర్ఎస్ దక్కించుకుందన్నారు. "అణచివేత, అప్రజాస్వామిక చర్యలకు రాష్ట్రంలో తావులేదని ఈ తీర్పు స్పష్టం చేసింది. కాంగ్రెస్కు ప్రజాక్షేత్రంలో కౌంట్డౌన్ మొదలైందని ఈ ఫలితాలు చెప్పాయి. మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు" అంటూ ఎక్స్లో పోస్టు చేశారు.

## ఆరు గ్యారంటీలు అమలైనట్లు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం



రాష్ట్రంలోని ఏ గ్రామంలోనైనా ఆరు గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే తన పదవికి రాజీనామా చేస్తానని, అమలు కాలేదని తాను నిరూపిస్తే ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోతారా? అని సీఎం రేవంత్రెడ్డికి.. కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్ విసిరారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం సిర్సపల్లి శివారులో ప్రతిపాదిత డంపింగ్ యార్డు స్థలాన్ని శనివారం ఆయన స్థానిక భాజపా నాయకులు, గ్రామస్థులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రికి దమ్మంటే తన సవాల్ను స్వీకరించాలన్నారు.

# ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి, కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ గూండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం.

బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మాజీ జడ్పీటీసి సున్నం నాగమణి , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు , మాజీ ఎంపీపీ మట్ల నాగమణిముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి. ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి.పట్టపగలు అధికార మదంతో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహరిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపిస్తోంది.ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యాలయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా?కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియా పై దాడులు.. నిత్యకృత్యం కావడం సిగ్గుచేటు అనీ , మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాజీ ఎంపీపీ,మట్ల నాగమణి లు పత్రిక ప్రకటనలో ఆరోపించారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా? ఎందుకు అడ్డుకోవడం లేదు? ఒకవైపు "హేట్ స్పీచ్ బిల్" పేరుతో ప్రజలు, ప్రతిపక్షాల నోళ్లు మూయిస్తూ,మరోవైపు కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించడమేనా మీ ప్రజా పాలన? ఇందిరమ్మ రాజ్యం అని చెబుతూ గూండా రాజ్యం అమలు చేస్తారా?సీఎం, మంత్రులు ఇతర రాష్ట్రాల్లో పొలిటికల్ టూర్లు చేస్తూ పాలనను గాలికి వదిలేసారా?ముఖ్యమంత్రి, మంత్రులు ఇతర రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ఉంటే,ఇక్కడ పాలనను ఎవరు చూస్తారు?బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కార్యాలయాలపై దాడులు చేయాలని సందేశాలు ఇచ్చారా? కాంగ్రెస్ నాయకులకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చారా? ఏడవ గ్యారంటీగా ప్రజాస్వామ్య పునరుద్ధరణ అని డబ్బా కొట్టి ఇప్పుడు, ఉన్న ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు. ఎమర్జెన్సీ పాలనను తలపిస్తున్నారు. మీ అణచివేతలకు, మీనిర్బంధాలకు, మీ దాడులకు



బిఆర్ఎస్ పార్టీ అదరదు బెదరదు. ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని అడుగడుగునా నిలదీస్తూనే ఉంటం, ప్రజల తరఫున పోరాటం చేస్తూనే ఉంటం.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడులు జరిపిన కాంగ్రెస్ గూండాలను గుర్తించి వెంటనే అరెస్ట్ చేయాలని సున్నం నాగమణి,మోరంపూడి అప్పారావుమట్ల నాగమణి రాష్ట్ర తెలంగాణ డీజీపీ ని డిమాండ్ చేస్తున్నాం.

# నల్లమల లోని రుసుల చెరువులో అరుదైన "దువ్వెన బాతు" సందడి

**- రుసుల చెరువు వన్యప్రాణులకు అనుకూలం.... అటవీ అధికారులు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ పరిధిలోని రుసుల చెరువు లో అరుదైన జాతికి సంబంధించిన "దువ్వెన బాతు" కనిపించి సందడి చేస్తుంది. ముక్కు పై ఉండే ప్రత్యేక ముద్దుతో గుర్తింపు పొందే ఈ పక్షి సాధారణంగా కుంటలు,చెరువులు, నదుల వద్ద సంచరిస్తుంది. ఈ అరుదైన బాతు చిన్న చేపలు, కీటకాలు, నీటి విత్తనాలను ఆహారంగా తీసుకుంటుంది. ఈ అరుదైన జాతి పక్షి దర్శనం జీవవైవిద్యానికి సంకేతంగా భావిస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని రుసులచెరువు పరిసరాలు అడవిలో జీవనం కొనసాగించి వన్యప్రాణులకు అనుకూలంగా ఉన్నట్లుగా అటవీశాఖ అధికారులు వెల్లడించారు. నల్లమల అడవులను కాపాడే అటవీ అధికారులు ప్రతిరోజు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ ప్రకృతి సంరక్షణలో నిబద్ధతతో పనిచేస్తూ అరుదైన జాతి పక్షులను గుర్తిస్తున్నారు.

# శాసనసభ్యులు వంశీకృష్ణ కు వినతి పత్రం ఇచ్చిన సూర్య నోముల

**- నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- అమలు చేయాలి తెలంగాణ ఫ్లోరెన్స్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ డిమాండ్**



తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ మరియు నర్సింగ్ హోమ్స్‌లో పనిచేస్తున్న నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- నెలకు తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఫ్లోరెన్స్ నర్సింగ్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ప్రస్తుతం అనేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో నర్సింగ్ ఆఫీసర్లకు కేవలం 12,000 నుండి 18,000 వరకు మాత్రమే వేతనం చెల్లిస్తున్నారని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. అదే సమయంలో రోజుకు 10 నుండి 12 గంటలపాటు పనిచేయిస్తున్నప్పటికీ ఓవర్ టైమ్ చెల్లింపులు లేకపోవడం, వారాంతపు సెలవులు ఇవ్వకపోవడం, ూఖీ, జుూ× వంటి ప్రాథమిక హక్కులు అమలు చేయకపోవడం జరుగుతోందని పేర్కొంది.ఇవి భారత కార్మిక చట్టాల స్పష్టమైన ఉల్లంఘనలని సంఘం తెలిపింది. 2019, యాక్ట్ 1948, ఈక్వల్ రెమ్యూనరేషన్ ూష్, 1976 ప్రకారం కనీస వేతనం మరియు సమాన వేతనం చెల్లించడం తప్పనిసరి అని గుర్తుచేసింది. ఇటీవల పార్లమెంట్‌లో 13-02-2026న ఇచ్చిన సమాధానం ప్రకారం, ప్రైవేట్ రంగ నర్సుల వేతనాలు ప్రభుత్వ నర్సులకు సమానంగా లేదా సమీపంగా ఉండాలని సుప్రీంకోర్టు మార్గదర్శకాల ఆధారంగా నిపుణుల కమిటీ సిఫారసులు రాష్ట్రాలకు పంపినట్టు వెల్లడించింది. ఈ నేపథ్యంలో నర్సింగ్ ఆఫీసర్లకు కనీస వేతనం 40,000/- అమలు చేయాలని, ఓవర్ టైమ్ చెల్లింపులు, ూఖీ, జుూ×, వారాంతపు సెలవులు తప్పనిసరి చేయాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, చట్టాలను ఉల్లంఘిస్తున్న ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘం ప్రభుత్వం వద్ద డిమాండ్ చేసింది. నర్సులు ప్రజల ప్రాణాలను కాపాడే కీలక బాధ్యత నిర్వహిస్తున్నారని, వారికి గౌరవప్రద జీవనం కోసం తగిన వేతనం ఇవ్వడం అత్యవసరమని పేర్కొంది. ఈ కార్యక్రమంలో నోముల సూర్యనారాయణ, పిల్లి మహేష్ ప్రసాద్ పాల్గొన్నారు.

# నల్లమల్ల టైగర్ రిజర్వు అడవిలో భారీ అగ్ని ప్రమాదం

**- ఫైర్ అలర్ట్....... అధికారుల తక్షణ చర్యలు**





నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం నల్లమల అడవి ప్రాంతంలోని ఫర్హాబాద్ మెయిన్ రోడ్డు సమీపంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్మత్తుగా మంటలు చిలరేగి కిలోమీటర్ మేర వేగంగా విస్తరించడంతో అటవీ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లింది. మంటల దాటికి అడవి అంత పొగ ఆవరించింది. అనుమానాస్పదంగా చెలరేగిన అగ్ని ప్రమాదాన్ని అటవీశాఖ అధికారులు వేగంగా అదుపులోకి తీసుకువచ్చారు. రామమూర్తి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ స్వయంగా ఫైర్ టీం తో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పడం విశేషమని అటవీ అధికారులు తెలిపారు. అడవుల్లో మంటలు పెట్టడం తీవ్రమైన నేరమని, అలాంటి చర్యలకు పాల్పడిన దోషులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. సమీప ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా అప్రమత్తంగా ఉండి అటవీ సంరక్షణకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా: గడ్డం లింగారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక

**- న్యాయవాదు లా సమస్యల పరిష్కారమే ధ్యేయం : నూతన అధ్యక్షుడు లింగారెడ్డి**

న్యాయవాదుల సమస్యల పరిష్కారం ధ్యేయమని కోర్టు సమస్యల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి పేర్కొన్నారు శనివారం నమస్తే ఇందూర్ పాత్రికేయునితో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా నంది మేడారం జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు ఈ ఎన్నికలలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గడ్డం లింగారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఇదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా బొట్ల లక్ష్మీనారాయణ ఉపాధ్యక్షుడిగా ప్రతీప్ రెడ్డి కోశాధికారిగా సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా రాజేశం స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీగా సంపత్ లు ఎన్నికైనట్లు తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగారెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షుడిగా ఎన్నుకున్న న్యాయవాదులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని న్యాయవాదులకు ఏ సమస్యలు ఉన్నా వృత్తిపరంగా వాటిని తన సమస్యలుగా భావించి పరిష్కారం అయ్యే దిశగా చర్యలు తీసుకుంటానని అదేవిధంగా కోర్టు అభివృద్ధి విషయంలో నూతన కోర్టు భవనం మంజూరు గాని పలు అభివృద్ధి సంక్షేమాల గురించి గానీ అందరి సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







# అచ్చంపేట పశువుల సంతలో సీసీ కెమెరాలు అమర్చాలని డిమాండ్

**- ఆందోళన వ్యక్తం చేస్తున్న సంత వ్యాపారస్తులు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణ కేంద్రంలో ప్రతి శనివారం నిర్వహించేటటువంటి పశువుల సంతకి సీసీ కెమెరాలు అమర్చాలని సంత వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతలో మేకలు మరియు గొర్రెలు కొనుగోలుకు వచ్చినట్లుగా మరిపించి దొంగతనాలకు పాల్పడుతున్నారు. ఈ విషయంలో పలుమార్లు సంత నిర్వాహకులకు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంతకి వచ్చే వాహనదారుల దగ్గర మరియు మేకలను కొనే వారి దగ్గర డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ భద్రత మాత్రం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా సొంత నిర్వాహకులు స్పందించి వెంటనే పశువుల సంతకి ప్రవేశ మార్గం దగ్గర గేటును ఏర్పాటు చేసి వాటికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు నగదు 10 లక్షలు పెంచాలి..

**- ఆధార్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్..**




తెలంగాణ ప్రభుత్వం పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ఇస్తున్న నగదును 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచాలని ఆధార్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కంటే కేశవ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులకు ఇస్తున్న 5 లక్షలు ఇల్లు నిర్మించుకునేందుకు అరకొరగా ఉన్నాయని తెలిపారు. అదే విధంగా ప్రస్తుతం సిమెంటు ధరలు, ఇనుప చువ్వా, హమాలీల ధరలు భారీగా పెరిగినందున 10 లక్షలకు పెంచాలని కోరారు. అదేవిధంగా బిల్లులను వారంలో కచ్చితంగా లబ్ధిదారుడికి అందే విధంగా చూడాలన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇల్లు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వం, ఆ మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. పేద ప్రజల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మహిళలకు నగదును పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన .ఊకే ముత్తయ్య దొర. కొమ్ము విజయకుమార్. నరపోగు దీప్తి. నరేష్.వెంట ఆధార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతంగా సహస్రకళాభిషేకం మహా కుంభాభిషేకాలు నిర్వహించాలి ఎమ్మెల్యే జారె



అన్నపురెడ్డిపల్లి మండలకేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో త్వరలో జరగనున్న సహస్ర కళాభిషేకం, మహా కుంభాభిషేక మహోత్సవాల నేపథ్యంలో ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించబడింది శ్రీ త్రిదండి రామానుజ చిన్నజీయర్ స్వామివారి ఆధ్వర్యంలో జరుగనున్న వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పలు సూచనలు చేశారు

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతోత్సవం నిర్వహణ అందరూ ఆహ్వానితులే

**- జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా ఈనెల 5వ తేదీ (ఆదివారం) ఉదయం 9.00 గంటలకు ఆర్ ఱ బి కార్యాలయం పక్కన గల డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పమాలంకరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అనంతరం, జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి పట్టణంలోని నటరాజ్ థియేటర్ పక్కన, కల్వకుంట రోడ్ వద్ద బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు, బడుగు బలహీన వర్గాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

# కబ్జా కోరల్లో విధవరాలు స్థలం

**- మేయర్ గణేష్ ని ఆశ్రయించిన బాధితురాలు**

**- తక్షణమే న్యాయం చేయవలసిందిగా అధికారులను ఆదేశించిన మేయర్ మూడు గణేష్**



కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ 11వ డివిజన్లో 2006వ సంవత్సరంలో 100 గజాల స్థలం చింతల చెరువు రాణి పేరు మీద ఉండేది నేడు ఆ స్థలం నాది అంటూ విధవరాలైన రాణి మీద దౌర్జన్యాన్ని కి దిగుతూ స్థలం కబ్జా చేసిన వైనం పాత కొత్తగూడెం రామచంద్ర స్కూల్ ఎదురుగా చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకెళ్తే 2006వ సంవత్సరంలో 1-2-236/2 ఏ/2× గల ఇంటి నెంబర్ లో చింతల చెరువు రాణి భర్త పేరు వెంకట్ (లేట్) కులము మాదిగ నివాసం ఉండేవారు. కొన్ని సంవత్సరాల అనంతరం భర్త అనారోగ్యంతో చనిపోవడంతో దిక్కులేని రాణి బంధువుల వద్ద పాల్వంచలో ఉండేది. ఆ క్రమంలో గత మూడు సంవత్సరాల నుండి ఈ స్థలం నాది అంటూ మహిళా ఓర్సు కృష్ణ వేణి కులం వడ్డెర వారు వచ్చి బాధితురాలు రాణిని దుర్భాషలాడుతూ నీ దిక్కున కాడ చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. దిక్కులేని బాధితురాలు కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడు గణేష్ ని ఆశ్రయించి వినతి పత్రం అందజేసిన రాణి .ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సిపిఐ పార్టీ పేదల పక్షపాతి అని కొత్తగూడెం శాసనసభ్యులు కూణంనేని సాంబశివరావు నేతృత్వంలో కొత్తగూడెం అభివృద్ధి చెందుతుందని పేదల కష్టాలు తీర్చడమే సిపిఐ పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరిస్తామని వారు విధవరాలు అయిన రాణి కి హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం బాధితురాలు రాణి మాట్లాడుతూ దిక్కులేని వారికి దేవుడే దిక్కు అని భావించి మేయర్ కు వినతి పత్రం అందజేశానని వారు దయా హృదయంతో వెంటనే స్పందించి అధికారులను అప్రమత్తం చేసి కబ్జా గురైన ల్యాండ్ వివరాలు వెంటనే సేకరించాలని తక్షణమే బాధితురాలికి న్యాయం జరగాలని వారు ఆదేశించడం చాలా సంతోషంగా ఉందని పేదలమైన మా అవసరాలను తీరుస్తానడము పేదల పార్టీ సిపిఐ వెంటే మేము ఉంటామని వారు ఆనందాన్ని వ్యక్తపరిచినారు.

# గూడెప్పాడ్‌లో మక్కల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఇనగాల

**- డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి**



ఆత్మకూరు మండలం గూడెప్పాడ్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న (మక్కల) కొనుగోలు కేంద్రాన్ని హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని, రైతులకు కనీస మద్దతు ధర కల్పిస్తూ పంటను సేకరించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు, నీడ వంటి కనీస సదుపాయాలు కల్పించాలని నిర్వాహకులకు సూచించారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కేంద్రాలనే వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతు సంఘం ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా “రన్ ఫర్ జీసస్” ర్యాలీ ప్రేమ, క్షమాపణల సందేశంతో మార్మోగిన పట్టణం

కల్లూరు పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఎఐసిసి మండల కమిటీ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, క్షమాపణల సందేశాన్ని ప్రజల్లో విస్తరించాలనే ఉద్దేశంతో ఈ ర్యాలీ నిర్వహించబడింది. జిల్లా ప్రేయర్ సెల్ అధ్యక్షులు రెవరెండ్ నిర్మల్ కుమార్ ప్రార్థనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం ఎన్ఎస్పి క్రాస్ రోడ్డు నుండి నూతన బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించగా, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని పట్టణాన్ని ఆధ్యాత్మిక వాతావరణంతో నింపారు.ముఖ్య అతిథుల చేత రిబ్బన్ కట్ చేసి ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ ఏనోష్ కుమార్, ఆర్‌సీఎం చర్చ్ ఫాదర్ రెవరెండ్ సురేష్, సిఎస్ఐ చర్చ్ పాస్టర్ రెవరెండ్ భాస్కరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి ర్యాలీని ప్రారంభించారు. వారు ర్యాలీలో పాల్గొని ప్రజలను ఉత్సాహపరిచారు.యేసు సందేశం ప్రపంచానికి మార్గదర్శకం అని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడిన ముఖ్య అతిథులు యేసుక్రీస్తు ప్రభువు నరవతారీగా లోకానికి వచ్చాకే ప్రేమ, క్షమాపణల అసలైన అర్థం మానవాళికి తెలిసిందని తెలిపారు. యేసు ప్రభువు బోధనలు ప్రపంచానికి శాంతి, సమాధానాన్ని అందించాయని పేర్కొన్నారు. ఆయన జననం, సిలువపై మరణం, పునరుత్థానం ద్వారా మానవాళికి నిత్య రక్షణ, నిత్యజీవం, నిత్య రాజ్యాన్ని సిద్ధం చేశారని వివరించారు.యేసు క్రీస్తు పాపభారాన్ని తొలగించేందుకు లోకరక్షకుడిగా ఈ లోకానికి వచ్చాడని, మానవాళికి సమాధానం చూపించేందుకు సమాధానకర్తగా జన్మించాడని అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడిస్తే సమాజంలో శాంతి, సౌభాగ్యం నెలకొంటుందని పేర్కొన్నారు.గుడ్ ఫ్రైడే మరియు ఈస్టర్ పర్వదినాల సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ క్షేమం, శాంతి, భద్రత, సౌభాగ్యం కోసం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కల్లూరులో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపుతూ ఏసుక్రీస్తు సందేశాన్ని ప్రజలలో విస్తరించిన ఒక విశేష కార్యక్రమం గా నిలిచింది.ఈ కార్యక్రమంలో మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, మండల అధ్యక్షులు రెవరెండ్ ఎబినేజర్,




నియోజకవర్గ అధ్యక్షులు పీడీ దాసు, కన్వీనర్ కెనడి రాజు, గౌరవ సలహాదారులు బ్రదర్ టి. సంజీవరావు, ఎఐసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పెరుమాళ్ల దయాకర్, వైస్ ప్రెసిడెంట్ జాన్ పరంజ్యోతి, సుందర్ రాజు, ప్రధాన కార్యదర్శి రాయల తిమోతి, కోశాధికారి గౌడిపేరు జీవన్ కుమార్, మండల నాయకులు మహేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆదూరి రాజశేఖర్, ప్రచార కార్యదర్శి థామస్, బాల సుందరం, షాలెం దాసన్న, సత్తుపల్లి మండల అధ్యక్షులు రవి, తల్లాడ, వైరా మండలాల అధ్యక్షులు మరియు ఇతర నాయకులు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కార్యక్రమం పోస్టర్ విడుదల

**విజయవంతం చేయండి మహనీయుల జయంతి కార్యక్రమం సంగారెడ్డి జిల్లా**



ఉమ్మడి పుల్కల్ మండలం లో వివిధ గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ మెంబర్ బహుజన నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసిన సభ నిర్వాహకులు

ఇ కార్యక్రమం లో సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య. పొట్టిపల్లి మొగులయ్య. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య. సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య. బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రరం దేవదాస్. సర్పంచ్ లు. రమేష్. యాదగిరి.భాస్కర్ ఉప సర్పంచ్ నత్తి సందీప్ కుమార్ వీ-రా మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్.మ్యాదరి కరుణాకర్. గార్లపల్లి మల్లేశం అంబేద్కర్ సంఘాల నాయకులు ఉప్పరి దేవదాస్ అనిల్. శ్రీకాంత్. శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంసనీయం




సేవా కార్యక్రమాల్లో ముందుండే లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మల్కాపూర్ ఎస్సీ కాలనీలో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరం స్థానికంగా విశేష స్పందన పొందింది. శిబిరాన్ని 16వ డివిజన్ కార్పొరేటర్ కంతాల జగన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని అవసరార్థులకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు ఆదర్శప్రాయమని అన్నారు.రేకుర్తి కంటి ఆసుపత్రి సహకారంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాజరాజేశ్వరి కరీంనగర్ ఈ శిబిరాన్ని నిర్వహించింది. మొత్తం 65 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 11 మందికి శస్త్రచికిత్స అవసరమని వైద్యులు గుర్తించారు. వారికి ఈ నెల 9న రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.శిబిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నరహరి లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండ కిషన్ రెడ్డి, సీనియర్ సభ్యుడు రాళ్లబండి శంకర్ ప్రసాద్ రెడ్డి, సంధి మోహన్ రెడ్డి, బొంగోని పరుశురాం, ఎడబోయిన సంజీవరెడ్డి, దువ్వంతుల మునిందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి ప్రజాప్రతినిధులకు సన్మాన సభ

**కరీంనగర్‌లో ఆదివారం కార్యక్రమం ఐక్యతతో అభివృద్ధి సాధ్యమని గుణసాగర్ పిలుపు**



ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా పద్మశాలి వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆదివారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ వర్క్‌షాప్ ఎదుట ఉన్న పద్మశాలి కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, అలాగే జిల్లాలో ఎన్నికైన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లను సన్మానించి అభినందించనున్నారు. కార్యక్రమానికి పద్మశాలి కులానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని నిర్వాహకులు కోరుతున్నారు. చేనేత ఐకాస ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాదె గుణసాగర్ మాట్లాడుతూ, పద్మశాలి సమాజానికి చెందిన ప్రజాప్రతినిధులు ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమాజ ఐక్యతతో ముందుకు సాగితే మరిన్ని విజయాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా ప్రజాప్రతినిధుల్లో సేవాభావం మరింత పెరుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# సలేశ్వరం (తెలంగాణ అమర్నాథ్) జాతరలో శుభ్రత చర్యలు

**ప్రత్యేక బృందాలుగా విభజించి చెత్త సేకరణ, తరలింపు పనులు కొనసాగింపు**



నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అడవుల్లో సలేశ్వరం (తెలంగాణ అమర్నాథ్) జాతర నిన్నటితో ముగిసింది. ఈ జాతరలో సందర్భంగా మూడు రోజుల నుండి లింగమయ్య దర్శనానికి వచ్చిన భక్తుల రాకపోకలతో ఏర్పడిన ప్లాస్టిక్ మరియు ఇతర వ్యర్థాలను తొలగించేందుకు అటవీశాఖ అధికారులు విస్తృత స్థాయిలో శుభ్రత చర్యలు చేపట్టారు. దాదాపు 170 మంది గిరిజన వాలంటీర్లను నియమించి అడవి ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాన్ని క్రమబద్ధంగా అధికారులు నిర్వహిస్తున్నారు. గిరిజన వాలంటీర్లను ప్రత్యేక బృందాలుగా విభజించి చెత్త సేకరణకు మరియు వాటి తరలింపుకు సంబంధించిన పనులు వేగంగా కొనసాగిస్తున్నారు.

# అంబేద్కర్ దిమ్మె చుట్టు మరమత్తులు చేయించాలని వినతి



ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద దిమ్మె చుట్టు మరమత్తులు అంబేద్కర్ జయంతి లోపు చేయించాలని అంబేద్కర్ మాల సంఘం పోచమ్మ గల్లి ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉమా మహేశ్వర్ రావు కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మాల సంఘం అధ్యక్షుడు పులి యుగేందర్, ఉపాధ్యక్షుడు వెన్న రమేష్, ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్, కార్య నిర్వహణ కార్యదర్శి పింజ సుదర్శన్, కార్యవర్గ సభ్యులు వెన్న మోహన్, కొంతం పూర్ణ చందర్ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో మృతిచెందితే రూ 4 లక్షల ఆర్థిక సహాయం

**- విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక సమర్పిస్తానన్న ఎమ్మార్వో**



నాగర్ కర్నూల్ జిల్లా చంపేట నియోజకవర్గంలో ఎండ తీవ్రత తో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబానికి ప్రభుత్వం అందజేస్తామని అచ్చంపేట తహసీల్దారు సైదులు తెలియజేశారు. జిల్లాలో పెరుగుతున్నటువంటి ఎండల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. వడదెబ్బ మరణాలపై వైద్య అధికారి మరియు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అదేవిధంగా మండల తహసీల్దార్ తో కూడిన త్రిసభ్య కమిటీ విచారణ జరిపి జిల్లా కలెక్టర్కు నివేదిక సమర్పిస్తుందని ఆ తర్వాత పరిహారం కింద నాలుగు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందుతుందని ఆయన వివరించారు.

# క్రీడ ప్రాంగణానికి స్థల పరిశీలన చేసిన స్పోర్ట్స్ చైర్మన్,జిల్లా కలెక్టర్

జిల్లాలో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను, యువతను ప్రోత్సహించి క్రీడలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేన రెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ కొత్త కాపు శివసేనారెడ్డి పెబ్బేరు మున్సిపాలిటీలో పర్యటించారు.స్థానికంగా ఉన్న పిజెపి క్యాంప్ ఆవరణలోని ఖేలో ఇండియా ఫుట్బాల్ మైదానాన్ని పరిశీలించారు. మైదానంలో క్రీడాకారుల సౌకర్యార్థం కలెక్టర్ సొంత నిధులతో ఏర్పాటు చేయించిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని జిల్లా కలెక్టర్ తో కలిసి శివసేన రెడ్డి పరిశీలించారు. జిల్లాలో క్రీడల అభివృద్ధి కోసం జిల్లా కలెక్టర్ చూపిస్తున్న శ్రద్ధను అభినందించారు.అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి కలెక్టర్ ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా జర్మన్ టెక్నాలజీ తో వనపర్తి జిల్లా పెబ్బేరులో ఒకే స్థలంలో ఫుట్బాల్, హాకీ టర్ఫ్ తోపాటు 400 ట్రాక్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకోసం పిజేపీ క్యాంపు ఆవరణలోని మున్సిపాలిటీ కి చెందిన పది



ఎకరాల అనువైన స్థలాన్ని క్రీడా ప్రాధికార సంస్థ పేరున ట్రాన్స్ఫర్ చేస్తూ తీర్మానిస్తే, రూ. 2.50 కోట్లతో మైదానం ఏర్పాటు చేసేందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదరు పది ఎకరాల స్థలాన్ని వెంటనే సర్వే చేసి హద్దులు గుర్తించి సదరు స్థలాన్ని క్రీడలకు కేటాయించేందుకు మున్సిపాలిటీ ద్వారా తీర్మానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు, మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా త్వరలోనే కేలో ఇండియా ఫుట్బాల్ మైదానంలో ఏర్పాటుచేసిన హైమాస్ట్ లైటింగ్ సౌకర్యాన్ని ప్రారంభించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు.

**ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన కలెక్టర్**

పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో పర్యటించి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక గృహ నిర్మాణాన్ని సందర్శించిన కలెక్టర్, లబ్ధిదారుతో మాట్లాడి నిర్మాణ పురోగతి, చెల్లింపుల పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు.లబ్ధిదారులకు ప్రభుత్వంచే అందాల్సిన చెల్లింపులు సమయానికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. పనుల పురోగతిని వేగవంతం చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అధికారులు సమాచారం ఇస్తూ, మున్సిపాలిటీ లో మొత్తం 143 ఇళ్లలో 83 ఇళ్లకు గ్రౌండింగ్ పూర్తయిందని తెలిపారు. మిగిలిన ఇళ్ల పనులను కూడా త్వరితగతిన ప్రారంభించి, లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పెబ్బేరు మునిసిపల్ ఛైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి,కృష్ణ కుమార్ రెడ్డి, డివైఎస్ వో సుధీర్ రెడ్డి,తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీ ఓ రోజా రెడ్డి, మేనేజర్ గణేష్ బాబు కాంగ్రెస్ నాయకులు, ఇతర అధికారులు తదితరులు ఉన్నారు.

# బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి జిల్లా పర్యటన



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో పర్యటనలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు కే వి రమణ. ఈ సందర్భంగా 2026 డిసెంబర్ నెలలో జరగబోవు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల గురించి ఏనుగుల రాకేష్ రెడ్డి తో ముచ్చిటిస్తున్న సందర్భంగా ఏనుగుల ఆఫీస్ రెడ్డి విస్తృతంగా పనిచేస్తామని స్థానికంగా ఉన్న యువ గ్రాడ్యుయేట్లను ఓటర్లుగా నమోదు చేయించడం తద్వారా బిఆర్ఎస్ పార్టీ తరఫున రాకేష్ రెడ్డి గెలుపుకై పని చేయగలమని వారికి తెలియజేయడం జరిగింది . కే.వి.రమణ ,గాడిద దామోదర్ , చీకటి ప్రసాద్, సిద్దిల రవికుమార్, కాకి ప్రసాద్ తదితరులు ఏనుగుల రాకేష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది .

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పేదలకు వరం




రాష్ట్ర పేద ప్రజలకు రేవంత్ సర్కార్ అందిస్తున్న సీఎం ఆర్ ఎఫ్ పథకం ఒక వరంల మారిందని గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఎస్ కె చిన్నారెడ్డి చొరవతో మండలంలోని పల్లె హరిపూర్ గ్రామములో శనివారం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం గ్రామానికి చెందిన మేక సుమలతకు గ్రామ సర్పంచ్ మనిషా సంజీవ్ ఉపసర్పంచ్ ఎస్ రవీ చేతులమీదుగా 22 వేల రూపాయల చెక్కును అందించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పేదలకు ఆస్పత్రుల ఖర్చులకు ప్రభుతం ఆసరా కావడం గొప్ప విషయమని అన్నారు.దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ఈ పథకం ద్వారా పేదలకు కోట్ల రూపాయలు వెచ్చించి ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. చెక్కులు జారీ చేసిన ప్రభుత్వానికి, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు రామ్సన్ జోరిగే ధర్మయ్య అది సంతోష్ కొంపల్లి సుధాకర్ నరేష్ చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే - జారే

**- మరణించిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శలు**

**- పాస్టర్స్ ఫెలోషిప్ శాంతి ర్యాలీలో ఎమ్మెల్యే శాంతి సందేశం**

అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట మండల కేంద్రంలో మానవత్వానికి నిదర్శనంగా ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను స్వయంగా వారి ఇళ్ళకు వెళ్ళి పరామర్శించి ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చిన్నబాబు మరణించగా వారి కుటుంబ సభ్యులను, మైనారిటీ నాయకులు అబ్దుల్ జిన్నా అమ్మ వృద్దాప్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎం.డి వలీపాషా అమ్మ వృద్దాప్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, రోడ్డు ప్రమాదంలో మరణించిన గోవిందాచారి రెండోవ కుమార్తె ఝూన్సీ కుటుంబ సభ్యులను సంతాపం వ్యక్తం చేస్తూ మరణించిన వారి పటాలకు పుష్పాంజలి ఘటించారు. ఇలాంటి కష్టకాలంలో మనం ఒకరికొకరం తోడుగా నిలవడం ఎంతో అవసరం అని పేర్కొన్నారు. తదనంతరం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాల్గొని శాంతి సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా శాంతి యాత్రలో పాల్గొని మద్దతు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు మండల పాస్టర్లు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, సీనియర్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, టౌన్ అధ్యక్షులు చిన్నశెట్టి చిట్టిబాబు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కాకా రమేష్, దిశ కమిటీ సభ్యురాలు సొంగా ఏసుమణి, చిన్నశెట్టి గోపి,



దేవయ్య, దాసరోజు రామారావు, మళ్ళా చిన్నా, కుప్పాల రాంబాబు, మురహరి నాగరాజు, పెద్ద సంఖ్యలో పాస్టర్లు, స్థానికులు పాల్గొన్నారు.

# అర్బన్ కాలని అంగన్వాడి కేంద్రంకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు

దమ్మపేట పంచాయితీ పరిధిలో గల అర్బన్ కాలనిలో ఇటీవల ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ గా నిర్మించిన అధునాతన అంగన్వాడీ కేంద్రంకు 11 మందితో కూడిన ప్రత్యేక కమిటీ సభ్యులుగా చైర్ పర్సన్ సర్పంచ్ పి. రమాదేవి, వార్డు సభ్యుడు రూపా రాంబాబు, ఆశా కార్యకర్త ఎన్. రమణ, గర్భిణి పి. రష్మి, బాలింత సి.హెచ్ కనకదుర్గ, పిల్ల తల్లులు టి.రాజ్యలక్ష్మి, పి.భారతి, ఉపాధ్యాయురాలు ఎం.డి. తస్లీమా, వి.ఓ.లు సి.హెచ్ నాగమణి, వై.బిందు, అంగన్వాడి టీచర్ ఎం.డి గౌస్య లను శనివారం నియమించారు. ఈ ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో అంగన్వాడీల నిర్వహణ, గర్భిణీలకు, చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ, ఆహారా తనిఖీ, శుభ్రత, మౌలిక సదుపాయాలు, పిల్లల హాజరు,



ప్రతి నెలా సమావేశం ఏర్పాటు, అంగన్వాడీ కేంద్రం పనితీరు, మందు బిళ్ళల పంపిణి, ఆరోగ్య పరీక్షలు నిర్వహణ చేసే విధంగా చర్యలు తీసుకుంటాము అని కమిటీ సభ్యులు అందరు సహకరించాలి అని, పోషకాహారం గర్భిణుల ఆరోగ్యానికి, శిశువు ఎదుగుదలకు ఎంతో అవసరం అని, కేంద్రం కు కావల్సిన సదుపాయాలు ఏమి కావాలన్నా సమకూర్చుతాము అని సర్పంచ్ తెలియజేశారు. ప్రభుత్వం తరపున ఇచ్చే పోషకాహారంని లబ్దిదారులకు సర్పంచ్ రమాదేవి, వార్డు సభ్యులు రూపా రాంబాబు కలిసి పంపిణి చేశారు. పిల్లల బరువును నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గ్రామస్తులు పగడాల రాంబాబు, శంకరవర అయ్యప్ప, అప్పారావు, ఎం.డి బాబ్ జానీ, పగడాల గోపి, అంగన్వాడీ కేంద్రం నిర్వాహకులు టీచర్ సి.హెచ్ సుమతి, హెల్పర్లు సి.హెచ్ విజయ, కే.ఆదేమ్మ, చిన్నారులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జయంతి కార్యక్రమం పోస్టర్ విడుదల

**- విజయవంతం చేయండి మహనీయుల జయంతి కార్యక్రమం**



ఉమ్మడి పుల్కల్ మండలం లో వివిధ గ్రామాల సర్పంచ్ ఉపసర్పంచ్ మెంబర్ బహుజన నాయకులతో కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేసిన సభ నిర్వాహకులు

ఇ కార్యక్రమం లో సభ నిర్వాహకులు అరిటిక్యాల శంకరయ్య. పొట్టిపల్లి మొగులయ్య. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లె సంజీవయ్య. సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య. బహుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రరం దేవదాస్. సర్పంచ్ లు. రమేష్. యాదగిరి.భాస్కర్ ఉప సర్పంచ్ నత్తి సందీప్ కుమార్ వీ=రూ మండల అధ్యక్షులు ఎర్రోళ్ల రమేష్.మ్యాదరి కరుణాకర్. గార్లపల్లి మల్లేశం అంబేద్కర్ సంఘాల నాయకులు ఉప్పరి దేవదాస్ అనిల్. శ్రీకాంత్. శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థి దశలో గడిపిన క్షణాలు జీవితాంతం గుర్తుంటాయి

**- ముఖ్య అతిథులుగా తెలంగాణ స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి,**

**- మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పాత విద్యార్థుల సమ్మేళనం (అలుమ్ని మీట్) శనివారం ఘనంగా జరిగింది. దశాబ్దాల క్రితం ఇక్కడ విద్యనభ్యసించిన విద్యార్థులంతా ఒక్కచోట చేరి తమ పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) అధ్యక్షులు కొత్తకాపు శివసేన రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థి దశలో గడిపిన క్షణాలు జీవితాంతం గుర్తుంటాయని, పాత మిత్రులను కలుసుకోవడం ఒక గొప్ప అనుభూతిని




ఇస్తుందని పేర్కొన్నారు. సాంకేతిక విద్యను అభ్యసించిన పాత విద్యార్థులు ప్రస్తుతం సమాజంలోని వివిధ ఉన్నత పదవుల్లో ఉండటం గర్వకారణమన్నారు. క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కళాశాలలో క్రీడా మైదానాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు.మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాల ఎందరో గొప్ప ఇంజనీర్లను తీర్చిదిద్దిందని కొనియాడారు. పాత విద్యార్థులు తమ సొంత కళాశాల అభివృద్ధికి, ప్రస్తుత విద్యార్థుల ఉపాధి అవకాశాలకు అండగా నిలవాలని కోరారు. పట్టణ ప్రథమ పౌరుడిగా కళాశాల మౌలిక వసతుల కల్పనలో ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు.కళాశాల ప్రాంగణం పాత విద్యార్థుల సందడితో కోలాహలంగా మారింది.చదువు చెప్పిన అప్పటి ప్రిన్సిపాల్ గంధం రంగస్వామి, గురువులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జయచంద్ర,వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి,కౌన్సిలర్లు పర్వీన్ షకీల్,తాటికొండ కృష్ణ, మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ కారుపాకుల వెంకట్ రాములు, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు, దయాకర్ రెడ్డి,రంజిత్ కుమార్, రణధీర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ రాములు కాంగ్రెస్ నాయకులు, వివిధ బ్యాచ్‌లకు చెందిన పాత విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్లని రాము కుటుంబ సభ్యులకు పలువురు ప్రజాప్రతినిధుల పరామర్శ



చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామం నందు ఇటీవల కాలంలో గుండెపోటుతో మృతి చెందిన తెదేపా యువ నేత నల్లని రాము మృతికి సంతాపం తెలియజేస్తూ కూటమినేతలతో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మరియు విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ చిన్ని రాము చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు

Eekalam News, printed and published by Devender Nukala, eekalam publications, printed at sunday printing press, h.no.361, bhagyalaxmi colony, medchal malkaj-giri, telangana 500054. Editor : Devender Nukala. eekalamnews@gmail.com, RNI(PRGI) No.TGTEL/25/A3149